# రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో రెవెన్యూ ఉద్యోగాలు ముందుండాలి..

**- రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి -జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



డైరీ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్‌ను అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, కే.సీతారామారావులతో కలిసి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఉద్యోగి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో రెవెన్యూ ఉద్యోగులు ముందుండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఐదు గ్యారెంటీల దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదులో రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఉద్యోగులకు, అధికారులకు అవసరమైన మంచి సమాచారంలో డైరీని రూపొందించడం అభినందనీయమన్నారు. రెవెన్యూ ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కొల్లాపూర్ ఆర్డీఓ నాగరాజు, కార్యదర్శి వెంకటరమణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఖాజామైనుద్దీన్, కోశాధికారి కరుణాకర్, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, తబిత, రాణి, కార్తీక్‌కుమార్, శ్రీనివాసులు, ఇబ్రహీం, సైదులు, తహసీల్దార్లు జాకీర్ అలీ, డీటీ ఖాజామైనుద్దీన్, రఘు, రెవెన్యూ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.




మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


# సెలవులొచ్చాయ్..

**- నేటి నుంచి 17వరకు సంక్రాంతి హాలీడేస్**

**- 18న తిరిగి ప్రారంభంకానున్న విద్యాలయాలు**

**- కిక్కిరిసిన బస్టాండ్లు.. - సొంతూళ్లకు చేరుకుంటున్న విద్యార్థులు..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. శుక్రవారం నుంచి ఈ నెల 17వరకు సెలవులను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాలయాలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు సొంతూళ్లకు తరలుతున్నారు. దీంతో పట్టణాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. మిషనరీ స్కూళ్లు అన్ని పాఠశాలలకు సెలవులు వర్తించనున్నాయి. ఈనెల 13న రెండో శనివారం కాగా, 14న భోగి, 15న సంక్రాంతి, 16న కనుమ పండుగలు ఉన్నాయి. దీంతో విద్యార్థులులు ఊర్లకు తరలారు.



**కిక్కిరిసిన బస్టాండ్లు..** విద్యాలయాలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఉత్సాహంగా తమ ఊర్లకు పయనమయ్యారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, జడ్చర్ల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి లాంటి పట్టణాల్లో చదువుతున్న విద్యార్థులు, హాస్టళ్లలో ఉన్నవారు తల్లిదండ్రులు వెంట తమ గ్రామాలకు బయలుదేరారు. దీంతో బస్టాండ్లు రద్దీగా మారాయి. బస్సులు కూడా ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. రాత్రి వరకు బస్టాండ్లలో రద్దీ కొనసాగింది. కొంతమంది బస్సు టాప్ ఎక్కి ప్రయాణం సాగించాల్సి వచ్చింది. విద్యార్థులు తాకిడితో మహబూబ్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. బట్టల దుకాణాలు కిటకిటలాడాయి, బస్టాండ్‌లో బస్సులు సరిపడా లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలకు ఆశ్రయించారు.

# ఉపాధ్యాయులే సమాజ మార్పు తీసుకు రావాలి...

**జంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను అకస్మిక తనిఖీ**

**విద్యార్థులతో కలిసి విద్యార్థిగా మారి పతంగులు ఎగిరివేసిన కలెక్టర్**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 11, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులే సమాజ మార్పు తీసుకుని రావాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం పెద్దమందడి మండలంలని పామిరెడ్డి పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు జంట గ్రామాలైన బలిజపల్లి, జంగమాయపల్లి గ్రా మంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ వేర్వేరుగా అకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆయా పాఠశాలల్లో గల రికార్డులను పరిశీలించారు. జంట గ్రామాల ప్రధానోపాధ్యాయులు మంజులతో మాట్లాడుతూ అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైహాజరు కాకూడదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాభోధనను అందించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలన్నారు. మంచి ఆలోచనలు విద్యార్థులకు వచ్చేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని సూచించారు.



విద్యార్థులతో కలిసి గాలిపటంను ఎగురవేస్తున్న కలెక్టర్

**విద్యార్థులతో కలిసి విద్యార్థిగా మారి పతంగులు ఎగిరివేసిన కలెక్టర్...**

సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకుని రంగవల్లులు అల్లి రంగులు వేసిన విద్యార్థులతో కలెక్టర్ కాసేపు సరాదాగా మాట్లాడారు. విద్యార్థులతో కలిసి విద్యార్థిగా మారిన కలెక్టర్ సరాదాగా గాలిపటం ఎగురవేసి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కలెక్టర్ గాలిపటం ఎగురవేయడంతో విద్యార్థులు కేరింతలు కొట్టారు. అనంతరం ముగ్గుల ఫోటీల్లో పాల్గొన్న బాలికలకు నోట్ పుస్తకాలను బహుమతులుగా అందజేయడంతో పాటు సంక్రాంతి పండుగ , స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలను తెలిపారు.

# జాతీయ రహదారిపై విషాదం..

**హైవే సిబ్బంది పై దూసుకెళ్లిన పాల ట్యాంకర్**

**ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

**జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లిలో ఘటన**




మృతి చెందిన రాముడు, రమేశ్

**అలంపూర్ జనవరి 11, ప్రభాతవార్త:** పొట్టకూటి కోసం కడుపు చేత పట్టుకుని రోజువారి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆ కుటుంబాల్లో మృత్యువు పాల ట్యాంకర్ రూపంలో వచ్చి కబళించింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మృతి చెందిన కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. అందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని 44వ జాతీయ రహదారి పై టోల్‌గేట్ సమీపంలో రోడ్డు పై పని చేస్తున్న హైవే సిబ్బందిపై గురువారం పాల ట్యాంకర్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో ఉండవల్లి మండల కేంద్రానికి చెందిన రమేశ్, పుల్లూరు గ్రామానికి చెందిన రాముడు హస్పిటల్లో మృతి చెందారు. మరో ఇద్దరు కూలీలు గాయాలతో హస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వారంతా రోజువారీ కూలీగా పనిచేస్తు ఆ క్రమంలోనే రోడ్డు పై హెచ్చరిక బోర్డులు పెట్టి కూలీలు పనిచేస్తుండగా పాల వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా వాహనం నడపడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. పాల వ్యాన్ హైదరాబాద్ నుండి కర్నూల్ వైపు వెళ్తుండగా టోల్ గేట్ సమీపంలో జాతీయ రహదారిపై ఘటన చోటు చేసుకుంది. ఇద్దరు మృతి చెందడంతో వారి స్వగ్రామంలో తీవ్ర విషాద ఛాయాలు అలుముకున్నాయి. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# వడ్డె ఓబన్న పోరాట యోధుడు..

**స్ఫూర్తిని భావి తరాలకు చాటిచెప్పాలి.. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తిని భావి తరాలకు చాటి చెప్పాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న 217 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తొలిసారిగా స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా ఘనంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నా రు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న పోరాటం వీరోచితమని, నాటి స్వాతంత్ర్య సమర యో ధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి నాడు బ్రిటిష్ వారిపై జరిపిన పోరాటం స్వాతంత్ర్య పోరాట పటిమ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు. అలాంటి మహనీయుని చరిత్ర నేటి యువతకు ఆదర్శప్రాయమని, మహబూబ్‌గర్ జిల్లా కేంద్రంలో వడ్డె ఓబన్న విగ్రహం ఏర్పాటుకు తాను కృషి చేస్తానని చెప్పారు. బడ్డెర పిల్లలను మంచి చదువులు చదివించి ఉన్నత స్థాయికి ఎది గేందుకు కృషి చేస్తానని చెప్పారు. పాఠ్యాంశాలలో ఓబన్న చరిత్ర ఉండే విధంగా ప్రయత్నం చేస్తా నన్నారు. అన్ని రకాల సంక్షేమ పథకాలను అందరికి అందించేందుకు కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందని తెలిపారు. బిసి సంక్షేమ అధికారిణి ఇందిర, వడ్డెర సంఘం నుండి పి.యాదయ్య, వెంకటయ్య, ఊశన్న, చంద్రయ్య, పి. సురేష్, కె. శ్రీను, వెంకటేష్, యాదయ్య, రెడ్‌క్రాస్ అధ్యక్షుడు లయన్ నటరాజ్ పాల్గొన్నారు.



ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

# దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తాం..

**మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే**

**ఆరు గ్యారంటీలో దివ్యాంగులకు ప్రాధాన్యం**

**దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి**

**ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తాం : కలెక్టర్ రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11 ప్రభాతవార్త :** దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శాసనసభ ఎన్నికల కౌంటింగ్ కారణంగా డిసెంబర్ 3న నిర్వహించాల్సిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లాలో దివ్యాంగుల కోసం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సన్నిధి, శాంతివనంతో పాటు, ప్రైవేట్ ఆధ్వర్యంలో సైతం దివ్యాంగుల పాఠశాలలు నెలకొల్పి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దుతుండడం, ఇందుకు జిల్లా యంత్రాంగం సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. దివ్యాంగులకు సంబంధించిన సమస్యల పరిష్కారంతో పాటు, వారి అభ్యున్నతికి తాము ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను, ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇచ్చే విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలలో ఔట్‌సోర్సింగ్ ద్వారా తీసుకున్న వారిలో దివ్యాంగుల శాతాన్ని పరిశీలించి ఖాళీగా ఉనన దివ్యాంగ పోస్టులలో వారిని తీసుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

అదేవిధంగా దివ్యాంగులకు ఇచ్చే ప్రత్యేక ప్రోత్సాహకాలన్నింటిని ఎప్పటికప్పుడు ఇవ్వడం జరుగుతున్నదని, దివ్యాంగులు సకలాంగులను పెళ్లి చేసుకున్న సందర్భంలో ఇచ్చే ప్రోత్సాహకాన్ని ఇకముందు కూడా జాప్యం లేకుండా ఇస్తామని, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రతివారం సదరం శిబిరాలు నిర్వహించి దివ్యాంగులకు సర్టిఫికెట్లు ఇస్తున్నామని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఇంఛార్జి అధికారిణి జ్యోతి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘాల తరపున శ్రీనివాస్, అందుల అసోసియేషన్ కార్యదర్శి ముంతాజ్, చిక్కా హరీష్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ, దివ్యాంగులకు 6 గ్యారంటీలలో ప్రాధాన్యత ఇవ్వాలని, లూయిస్ బ్రెయిలీ విగ్రహాన్ని మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేయాలని, బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణానికి అవకాశం ఇవ్వాలని దివ్యాంగుల పోస్టుల భర్తీకి స్పెషల్ రిక్రూట్‌మెంట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా బేటీ బచావో బేటీ పడావో దివ్యాంగుల గోడ పత్రికలను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు సర్టిఫికెట్లను ప్రధానం చేయడంతోపాటు, ఆలింకో కంపెనీ ఆధ్వర్యంలో మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు. దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేసిన వారికి సన్మానం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు లయన్ నటరాజ్, బ్రహ్మ మానసిక వికలాంగుల కరస్పాండెంట్ గన్నోజు చంద్రశేఖర్, రెడ్డిస్ ల్యాబ్ నుండి అరుణ్‌కుమార్‌రెడ్డి తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.



దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు, కలెక్టర్

# కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటి (కాడా) ఏర్పాటు..

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త :** కాడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డితో కలిసి గురువారం నారాయణపేట జిల్లా తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి, మద్దూరు, కొత్తపల్లి, గుండుమాల్ మండలాలను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్నారని జిల్లాలో నాలుగు మండలాలు కొడంగల్ నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించే బాధ్యత తమపై ఉందన్నారు. స్కిల్ అప్‌గ్రేడేషన్‌తో అనుసంధానించబడిన ఉపాధి కల్పన కార్యకలాపాలకు శిక్షణ, ఉత్పాదకతను పెంపొందించడానికి ప్రాథమిక అవస్థాపన పనులు వినూత్న జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా, ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి ప్రభుత్వ కార్యక్రమాల కలయిక కోసం ప్రణాళికలో కూడా పాల్గొంటుందన్నారు. విద్య, వైద్య పరంగా అభివృద్ధి ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు నేల, భూగర్భ జలాలతో సహా అన్ని సహజ వనరులను సమర్థవంతంగా ఏర్పాటు చేయుటకు సర్వం సిద్ధం చేయాలన్నారు. అనువైన పరిశ్రమలను, ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించడం, ప్రోత్సహించడం కూడా దాని కార్యకలాపాలలో భాగం అవుతుందన్నారు. కాడా చేపట్టే కార్యక్రమాలను పర్యవేక్షించడానికి, బడ్జెట్ మద్దతును అందించడానికి ప్రణాళికా విభాగం నోడల్ విభాగంగా ఉంటుందన్నారు. రోడ్డు విస్తరణ రాష్ట్ర రాజధానికి మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్ జిల్లాలకు అనుసంధానం చేస్తూ రోడ్లు వెడల్పు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పరిశ్రమలకు ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలను పరిశీలించాలని సూచించారు. ఇప్పటివరకు ఆమోదం పొంది పనులు ప్రారంభం కానివేమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కొత్త పనులు ఏమైనా మొదలు పెట్టాలనుకుంటే వాటిని సిద్ధం చేసుకోవాలన్నారు. సుందరీకరణకు కావలసిన ప్రణాళిక ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక అధికారి సూచించారు. సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు సంబంధించిన వినతులను కొడంగల్ క్యాంప్ కార్యాలయంలో తీసుకోవడం జరుగుతుందని అధికారి తెలిపారు. సమావేశంలో తహసిల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# దళితబంధును విడుదల చేయాలని కలెక్టరేట్ ముందు లబ్దిదారుల ధర్నా..!!

**-నిలిపివేసిన దళితబంధును తక్షణం అమలు చేయాలని డిమాండ్..**

**భూత్పూర్, జనవరి 11, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మాజీ సీఎం కేసీఆర్ దళితుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా దళిత బంధును ప్రవేశపెట్టి అమలు చేశారని, ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి దళితబంధును నిలిపివేశారని, ఇది కక్ష సాధింపు చర్య అని దళితబంధు లబ్దిదారులు, దళిత సంఘాల నేతలు గురువారం పాల్‌కొండ శివారులోని నూతన కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, దళిత సంఘాల నేతలు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధును నిలుపుదల చేయడం సబబు కాదని, సమాజంలో అట్టడుగువర్గాల సంక్షేమమే ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం మాజీ సీఎం ప్రవేశపెట్టిన దళితబంధును సీఎం రేవంత్‌రెడ్డి నిలిపివేస్తున్నట్లు ప్రకటించడం అమానుషమైన చర్యగా వారు అభివర్ణించారు. సీఎం రేవంత్‌రెడ్డి దళితబంధును యథాతతంగా కొనసాగించే వరకు తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. వెంటనే దళితబంధును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భూత్పూర్ మండల దళితనేతలు బోరింగ్ నర్సింహులు, గడ్డం ప్రేమ్‌కుమార్, గడ్డం రాములు, గడ్డం డీలర్ నర్సింహులు, గడ్డం యాదయ్య, గడ్డం వెంకటయ్య, గడ్డం శ్రీనివాసులు, బజారు శ్రీశైలం, గడ్డం బీమస్వామి, రామా స్వా మి, మండి ఆటో వెంకటయ్య, వి వెంకటేష్, వి మునుస్వామి, బజారు పరుశురాం, బజారు శ్రీనివాసులు, కావలి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న భూత్పూర్ బీఆర్ఎస్ దళిత నాయకులు, కార్యకర్తలు

# 300ల పడకల ఆసుపత్రి పనులను సకాలంలో పూర్తి చేయాలి..

**జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**గద్వాల ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త :** జిల్లాలో 300ల బెడ్స్ జిల్లా ఆసు పత్రిలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బిఎంసంతోష్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్‌పల్లి సమీపంలో 300ల పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహ న్‌రెడ్డితో కలిసి, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 300ల పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు పూర్తి కావడం జరిగిందని అన్నారు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాలను, విద్యుత్, వాటర్ కనెక్షన్ వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌లకు సూచించారు. త్వరలోనే ఆసుపత్రి నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సను అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెంచడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా కృషిచేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వైద్యానికి సంబంధించిన పరికరాలను వైద్యులను అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించి, ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేకుండా ప్రజలకు ఇక్కడనే వైద్యం అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి అన్ని విధాలుగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు త్వరలో అందుబాటులో వచ్చే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కంపౌండ్‌వాల్, సిసి రోడ్లు, మెయింటెనెన్స్‌కు ఒక ఎంప్లాయిని పెట్టాలని అన్నారు. స్వీపర్లకు జీతాలు వచ్చేటట్లు చూడాలన్నారు. ఏమైనా సమస్యంటే ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారమయ్యేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఆర్డీఓ చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ నరసింహ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ శశికళ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కమల, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిశోర్, ఎస్ఈ భాస్కర్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

# అనాటి పోరాటాలకు ఫలితం దక్కేనా.!

**- ప్రాజెక్టుల పూర్తికి అమరణ నిరాహార దీక్ష**

**- సాగునీటి కల్పనకై అలుపెరుగని పోరాటాలు**

**- కరెంట్ కష్టాల విముక్తికి రైతులకు అండగా...**

**అచ్చంపేట, జనవరి 11 ప్రభాతవార్త:** రైతు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు విద్యార్థి నాయకుడి నుంచే ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు పాదయాత్రలు, అమరణ నిరాహార దీక్షలు చేపట్టి ప్రభుత్వాలు దిగి వచ్చే వరకు విరమించేది లేదంటూ మొండితనంతో ప్రజలకు అండగా నిలిచి అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా అలుపెరుగని పోరాటాలతో పోరాట యోధుడిగా, జల సాధన ఉద్యమ నాయకుడిగా పేరు తెచ్చుకొని ఉమ్మడి ఎపీ రాష్ట్రంలోనే పేరుగాంచిన నాయకుడు. అనాడు ఉమ్మడి ఎపీ రాష్ట్రంలో మంత్రులతో సైతం పరిచయాలు ఏర్పరుచుకొని తనని నమ్మిన రైతాంగాన్ని, ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రతి విషయంలో చేదోడు వాదోడుగా ఉంటూ అనునిత్యం ప్రజ సమస్యల పరిష్కారానికే ముందడుగు వేసిన ప్రజా నాయకుడు. సుమారు 30 సంవత్సరాలకు పైగా ఒకే పార్టీలో కొనసాగుతూ ఎన్నో పదవుల్లో కొనసాగి తన తోటి మిత్రులను ఉన్నత ప్రజా ప్రతినిధులుగా చూసిన ఆయన కేవలం జెడ్పీటీసీ పదవితోనే సరిపెట్టుకున్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిన్ననాటి క్లాస్‌మెట్‌తో పాటు రక్తసంబంధీకులు. ఈ ప్రభుత్వంలోనైనా ఉన్నత పదవి దక్కేనా అని పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఒసామాన్య రైతు కుటుంబంలో జన్మించి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండ ఎన్ఎస్ యూఐ విద్యార్థి నాయకుడిగా ఎదిగిన కేవీఎన్‌రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలో జల సాధన సమితిని స్థాపించి ఉమ్మడి జిల్లా పెండింగ్ ప్రాజెక్టులపై ఉద్యమించారు. సొంతింట్లో 8 రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి అప్పటి టీడీపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించి జిల్లా వ్యాప్తంగా యువ రాజకీయ నాయకుడిగా మంచి గుర్తింపును చిన్న వయస్సులో పొందారు.



రాజీవ్‌గాంధీ గారితో కేవీఎన్‌రెడ్డి(ఫైల్)

**విద్యార్థి ఉద్యమం...**

విద్యార్థి దశలోనే 19 ఏళ్ల వయస్సులోనే ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 1992 వరకు పని చేసి విద్యార్థుల సమస్యలపై ఉద్యమించి ఎన్ఎస్‌యూఐ విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు పాలమూరు జిల్లాలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం 4 రోజులు అమరణ నిరాహార దీక్ష చేపట్టి నిధులు మంజూరు చేయించి దీక్ష విరమించారు. ఉమ్మడి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, పీసీసీ సభ్యులుగా 1997లో నియమితులయ్యారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో రైతు సమస్యలపై, పెండింగ్ ప్రాజెక్టుల సాధనకై, యువకులు, రైతుల్లో చైతన్యం తేవడం కోసం ఊరూరా సమావేశాలను నిర్వహించారు.



కేఎల్ఐ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించాలని నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కేవీఎన్‌రెడ్డి (ఫైల్)

**జల సాధన సమితి స్థాపన....**

కరువు జిల్లా, వలస జిల్లాకు శాశ్వత పరిష్కారం కోసం జల సాధన సమితిని 100 మంది సభ్యులతో స్థాపించి జల సాధన సమితి ఆధ్వర్యంలో రైతులను, యువకులను చైతన్యపర్చడానికి దశలవారిగా పాదయాత్రలు చేపట్టారు. 1992 జూలై 16న కృష్ణానదీ తీరంలో ప్రతిజ్ఞ చేసి పాలమూరు కలెక్టరేట్‌కు కేవీఎన్‌రెడ్డి నాయకత్వంలో పాదయాత్ర చేసి కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కరువు తొలుగాలంటే వలసలను నివారించాలంటే నది జలాల ద్వారానే సాధ్యమని, ప్రాజెక్టులు అవసరమయ్యే ప్రాంతాల్లో జీపు జాతలు, వివిధ కళా రూపాల ద్వారా గ్రామాల్లో ప్రజలను చైతన్యపర్చారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టుల సాధనకై అవిశ్రాంత పోరాటం చేసిన నాయకుడు. కృష్ణ జలాలు ఉమ్మడి పాలమూరు జిల్లాకు సాధించడమే జీవిత లక్ష్యంగా పెట్టుకొని జిల్లాలోని వివిధ ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటాలను నిర్వహించారు. కల్వకుర్తి ఎత్తిపోతల సాధ్యం కాదని, అన్ని పార్టీల్లోని అగ్ర నాయకుల ఒత్తిడిలో సర్వే డివిజన్‌ను ఎత్తివేయడంతో ప్రభుత్వంపై ఈ ప్రాంతంపై సవితి తల్లి ప్రేమ చూపుతుందని, తిరిగి సర్వే డివిజన్‌ను ఏర్పాటు చేయుటకు కృషి చేశారు. యువజన కాంగ్రెస్ నాయకుడిగా, పీసీసీ సభ్యులుగా అప్పటి మంత్రి కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డిని ఒప్పించి సర్వేకు నిధులు మంజూరు చేయించి కృషి చేయించారు.

**కల్వకుర్తి ఎత్తిపోతలకై పోరాటం....**

ఈప్రాంతం చిరకాల వాంఛ, సకల -మిగతా2లో..

## స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న పాత్ర కీలకం

**అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న పోరాటం వీరోచితమని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం వడ్డె ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రజావాణి హాల్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పూలదండలు వేసి ఓబన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఓబన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బిసి అభివృద్ధి అధికారి కృష్ణమాచారి, వడ్డెర సంఘం నాయకులు రాములు, దత్తు, సత్యమ్మ, వడ్డెర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## జడ్చర్ల ట్రైనింగ్ సెంటర్‌లో ఫైరింగ్ రేంజ్ ప్రాక్టిస్ చేస్తున్న జిల్లా ఎస్పీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త :** డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ నాగర్‌కర్నూల్ జిల్లా యొక్క పున:శ్చరణ శిక్షణ ఈ నెల 8 నుంచి జిల్లా ఆదేశాల మేరకు పోలీస్ గ్రౌండ్ నాగర్‌కర్నూల్‌లో ప్రారంభించారు. ఇందులో భాగంగా పోలీసులు తమ విధుల పట్ల అవగాహన కొరకు తగిన గ్రౌండ్ శిక్షణ ఇవ్వుటకు గాను, గార్డ్స్ ఎస్కార్ట్స్ రక్షిత వ్యక్తికి విధులు విఐపీ సెక్యూరిటీ సంబంధించిన విధులు అన్ని రకాల ఆయుధాల యొక్క శిక్షణ మరియు వాటితో పాటు ఫైరింగ్ ప్రాక్టీస్ తదితర అంశాల్లో శిక్షణ తీసుకుంటారు. మారుతున్నన కాలంలో అధునాతన టెక్నాలజీకి సంబంధించి పూర్తి అవగాహన కల్పించే విధంగా ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ మరియు జిల్లా అదనపు ఎస్పీలు, డీఎస్పీలు ఇతర సిబ్బందితో జడ్చర్లలో ఉన్న ఫైరింగ్ రేంజ్‌నందు ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించడంతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రాక్టీస్ చేశారు.



## ముగ్గులపోటీల విజేతలకు బహుమతుల పంపిణీ

**దేవరకద్ర, జనవరి 11 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం తపోవన్ ఉన్నతపాఠశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గులపోటీలలో ప్రతిభ కనబరచిన విధ్యార్థులకు గురువారం బహుమతులను అందజేశారు. దాదాపు 31 జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల విభాగంలో బిందు జట్టుకు మొదటి బహుమతి లబించింది. అలాగే సంధ్య జట్టుకు రెండవ బహుమతి, తృతీయ బహుమతి సంగీత జట్టుకు లబించింది. మాధ్యమిక పాఠశాల విభాగంలో మొదటి బహుమతి వర్ష జట్టుకు, రెండవ బహుమతి దీక్షిత జట్టుకు, ప్రాథమిక పాఠశాల విభాగంలో మొదటి బహుమతి సుష్మిత జట్టుకు, రెండవ బహుమతి స్పందన జట్టుకు, తృతీయ బహుమతి మేఘవర్ష జట్టుకు బహుమతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య, నరిసింహులు, అనురాధ, భవాని, ఉమ, సబిహా, శిరీష, మాధురి, సరిత, పావని, కళ్యాణి, అపర్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## కొత్త ఓటరు జాబితా ప్రకారం బిఎల్వోలు పకడ్బందీగా చేపట్టాలి..

**ఇటిక్యాల జనవరి 11 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొత్త ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకారం డబుల్ ఓట్లు తొలగింపు చనిపోయిన వారిని తొలగించడం, అర్హులైన వారికి కొత్తగా ఓటరు జాబితాలో చేర్చేందుకు బిఎల్‌ఓలు పకడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ నరేందర్ ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని మునగాల లోని 26.27 పోలింగ్ బూతులు ఇటిక్యాల లోని 28,29 పోలింగ్ బూతులను తాసిల్దార్ నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకారం పోలింగ్ బూతులలో బిఎల్‌ఓలు నిర్వహిస్తున్న ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు అలాగే డబుల్ ఓట్ల తొలగింపు కొత్త ఓటరునమోదు దరఖాస్తులు వివరాలు పై తాసిల్దార్ నరేందర్ బిఎల్‌ఓ లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫోటో సిమిలర్ ఎంట్రీస్ డెమోగ్రాఫికల్ ఎంట్రీస్‌ల పై బిఎల్వోలు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పూర్తి చేయాలని ఓటరు జాబితాలో తప్పులు లేకుండా ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని తాసిల్దార్ బిఎల్‌ఓ లను ఆదేశించారు. కొత్త ఓటరు నమోదు ఈ నెల 22 వరకు ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకుని బిఎల్‌ఓలు పనిచేయాలని ఆదేశించారు. వీరి వెంట ఆర్‌ఐ బీమ్ సేన్ రావ్ ఆయా గ్రామాల బిఎల్‌ఓలు పాల్గొన్నారు.



## నేడే 3 కొత్త గ్రామపంచాయితీల ప్రారంభించిన ఎమ్మెల్సీ

**ఇటిక్యాల జనవరి11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జింకలపల్లి ఉదండాపూర్ శనగపల్లి గ్రామా లలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఒక్కో గ్రామపంచాయితీని 20లక్షల రూపాయలు నిధులతో నిర్మించి పనులను పూర్తి చేశారు. శుక్రవారం కొత్తగా నిర్మించిన 3 గ్రామపంచాయితీ భవనాలను ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూరు ఎమ్మెల్యే విజయుడు సం బంధిత శాఖల అధికారుల ఆధ్వర్యంలో కొత్త పంచాయితీ భవనాలు ప్రారంభం కానున్నాయి. అం దుకు అనుగుణంగా పై గ్రామాలలో పంచాయితీ సర్పంచులు పంచాయితీలను ప్రారంభించుకునేం దుకు అన్ని సిద్ధం చేశారు.



## వేగవంతంగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న ప్రజాపాలన దరఖాస్తులు..


**80 శాతం మేర ఆన్‌లైన్‌లో దరఖాస్తులు నమోదు:ఎంపీడీవో రాఘవ**

**ఇటిక్యాల జనవరి11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులను వారం రోజుల పాటు స్వీకరించి ఏడో తేది నుండి ఆన్‌లైన్ నమోదు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి ఇటిక్యాల మండల పరిధిలోని 29 గ్రామ పంచాయితీల వారీగా ఆపరేటర్లను ఏర్పాటు చేసి వేగవంతంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో రాఘవ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లై న్‌లో నమోదు చేస్తున్న కార్యక్రమాన్ని ఎంపీడీవో రాఘవ పరిశీలించారు. మండలంలో 13.599 పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులు వచ్చినట్లు 10 వేల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి 80 శాతం పూర్తి చేసినట్లు ఎంపిడిఓ రాఘవ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17వ తేదీలోగా ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్‌లో నమోదు చేసే కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎంపీడీవో తెలిపారు. ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు దరఖాస్తులను వేగ వంతంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు.



## సిసి రోడ్డు పనులు నాణ్యతతో చేయాలి..

**బిజినేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :** పాలెం ఆర్టీసి బస్టాండ్‌లో వేస్తున్న సిసి రోడ్డు పనులను గురువారం ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. సిసి రోడ్డు పనులను నాణ్యతతో వేయాలని సూచించారు. మినరల్ ఫండ్ ద్వారా 20 లక్షలతో వేస్తున్న సిసి రోడ్లు భవిష్యత్తులో ఆర్టీసి ప్రయాణీకులకు ఇబ్బందులు తొలగించనున్నాయని చెప్పారు. గతంలో పాలెం ఆర్టీసి బస్టాండ్‌లో ఉన్న గుంతల వల్ల ఆర్టీసి బస్సులు బస్టాండ్ ఆవరణలోకి రావాలంటేనే జంకేవారని సిసి రోడ్డు నిర్మాణంతో ఆర్టీసి ప్రయాణీకుల సమస్యలు తీరనున్నాయని వివరించారు.



# విద్యార్థినులు విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి..!!

**-కస్తూరీభా ఆశ్రమ పాఠశాలలో కరాటే విద్యార్థినులకు మెడల్స్ ప్రదానం చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్..**

**భూత్పూర్, జనవరి 11, ప్రభాతవార్త:** విద్యార్థినులు విద్యలో ముందంజలో ఉన్నారని, విద్యతో పాటు కరాటే, కబడ్డీ, కోకో, టెన్నికాయిట్, క్యారమ్స్ వంటి క్రీడల్లో ప్రతిభ కనబర్చాల్సిన అవసరమెంతైనా ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అన్నారు. గురువారం భూత్పూర్ పట్టణ శివారులో ఉన్న కస్తూరీబా ఆశ్రమ పాఠశాలలో కరాటే విద్యలో రాణించిన వివిధ పాఠశాలల విద్యార్థినులకు మెడల్స్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ కరాటే మనిషి జీవనవిధానాన్ని మార్చివేసి, మానసికంగా, శారీరకంగా శక్తివంతుల్ని చేస్తుందన్నారు. విద్యావవస్థలో బాలుర కంటే బాలికలే పైచేయిగా ఉన్నారని, విద్యార్థినులు విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలని సూచించారు. పాఠశాల ఉపద్యాయ బృందం ఇక్కడి డ్రైనేజి వ్యవస్థ గురించి ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకురాగా, కస్తూరీబా ఆశ్రమ పాఠశాలలో వెంటనే డ్రైన్ నిర్మించే ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందడి వెంకటనర్సింహ్మారెడ్డి, మండల విద్యాధికారి నాగయ్య, పాఠశాల ఎస్ఓ ప్రశాంతితో పాటు కస్తూరీబా ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



భూత్పూర్ కస్తూరీబా ఆశ్రమ పాఠశాలలో మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)

**విద్యార్థినులకు వ్యాక్సినేషన్‌లో పాల్గొన్న జీఎంఆర్..**

10-15ఏళ్లలోపు ఉన్నవిద్యార్థినులలో ధనుర్వాతం, కోరింత దగ్గు, కంఠసర్పి వంటి రోగాలు రాకుడా టీడీ, డీపిటీ వ్యాక్సినేషన్ల కార్యక్రమాన్ని భూత్పూర్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్, సూపర్‌వైజర్ యాదమ్మ, హెల్త్ అసిస్టెంట్లు వెంకట్‌నర్సమ్మ, ప్రమోద్ కుమార్‌తో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థినులకు కరాటే మెడల్స్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

# అనాటి పోరాటాలకు ఫలితం దక్కేనా.!

మొదటి పేజీ తరువాయి భాగం..

సమస్యలకు ఈ ప్రాంతానికి కృష్ణ జలాలే పరిష్కారమని భావించి 1992 డిసెంబర్ 16 నుంచి 26వరకు 10 రోజుల పాటు ఉమమహేశ్వరం నుంచి కల్వకుర్తి వరకు కేవీఎన్‌రెడ్డి నాయకత్వంలో యువకులు, రైతులు వందల మందితో కలిసి 80 గ్రామాల ద్వారా పాదయాత్ర నిర్వహించి రైతులు, యువకుల్లో చైతన్యం నింపేందుకు కళాకారుల ప్రదర్శన, ఆటపాటలతో నిర్వహించి రాత్రి వేళల్లో ఆయా గ్రామాల్లో నాయకుల ఇండ్లలో బస చేసి రైతుల సమస్యలను దగ్గరుండి గుర్తించారు. అప్పటి అచ్చంపేట ఎమ్మెల్యే కిరణ్‌కుమార్, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కేఎల్ఐ సాధనకు కృషి చేసే విధంగా వారిపై ఒత్తిడి తీసుకొచ్చి పెండింగ్ ప్రాజెక్టులపై 1995 వరకు పూర్తి చేయాలని, దానికి జిల్లాలోని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావాలని జల సాధన సమితి ద్వారా అల్టిమేటం ప్రకటించారు. జిల్లాలోని చాలా మంది యువకులు ఒక నినాదంగా ప్రాణాలైన అర్పిస్తాం... కృష్ణ జలాలను సాధిస్తామని వాల్‌పోస్టర్ ద్వారా ప్రచారాన్ని అద్భుతం చేశారు.

**కొండారెడ్డిపల్లిలో అమరణ నిరాహార దీక్ష....**

1995 ఏప్రిల్ 16న కేవీఎన్‌రెడ్డి స్వగ్రామంలోని తన ఇంట్లో అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. సుమారు 200 మంది పోలీసులు ఇంటిని ముట్టడించి దీక్షను భగ్నం చేయుటకు ఎన్నో విఫల ప్రయత్నాలు చేశారు. అమరణ నిరాహర దీక్ష చేస్తున్న స్థలాన్ని వందలాది మంది యువకులు వాలంటీర్లుగా పనిచేసి దీక్ష స్థలాన్ని రాత్రి, పగలు కాపాలాగా ఉన్నారు. సొంతింటిలోని అమరణ నిరాహార దీక్ష చేపట్టి లోపలి నుంచి బయటకు రాకుండా గ్రీల్స్‌కు తాళాలను బిగించారు. వందలాది మంది పోలీసులు, ఇంటలిజెన్స్ వర్గాలు దీక్షను భగ్నం చేసేందుకు ఆయుధాలతో ప్రయత్నం చేసిన జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఎన్నో ప్రయత్నాలు జరిపించారు. దీక్ష భగ్నం చేసేందుకు వచ్చిన పోలీసులు ముందు కొందరు యువకులు పెట్రోల్ డబ్బాలతో ఆత్మహుతి చేసుకునేందుకు ఇంటి ముందు టవర్‌పైకి ఎక్కి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించడంతో పోలీసులు వెనుతిరుగక తప్పలేదు. జిల్లా పోలీసులు, కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి రోజు సమీక్షించి ప్రభుత్వానికి నివేధికలు పంపించారు. ఈ నివేధికలతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నాయకత్వంలో రాష్ట్ర క్యాబినేట్ సమావేశం నిర్వహించి కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేస్తూ నిధులు మంజూరు చేస్తామని క్యాబినేట్ ఆమోదిం చింది. రాష్ట్ర ప్రభుత్వ దూతగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎమ్మెల్యేల నాయకత్వంలో క్యాబినేట్ నిర్ణయ ప్రతిని తీసుకొచ్చి 8 రోజుల పాటు సాగిన అమరణ నిరాహర దీక్షను విరమింపజేశారు. ఆ దీక్షకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ప్రజా, రైతు సంఘాలు పార్టీలకతీతంగా నాయకలు నిరసనలు, రాస్తారోకోలు చేసి మద్దతు తెలిపారు.



కేవీఎన్‌రెడ్డి అమరణ నిరాహార దీక్షను విరమింపజేస్తున్న అప్పటి అచ్చంపేట ఎమ్మెల్యే పోతుగంటి రాములు ఫైల్

**కరెంట్ ఉద్యమం....**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో వరుసగా వర్ష ప్రభావం ఏర్పడి భూగర్భజలాలు అడుగంటిపోయి బోరుబావుల్లో వ్యవసాయం చేసే వారు ఉమ్మడి ఏపీలోని అతిలోతుగా భూగర్భజలలు అడుగంటిపోయి రైతులు బోర్లు వేసి పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భం. 12 గంటల విద్యుత్ 12 సార్లు వచ్చిపోయేది. లోవోల్టేజీతో కొద్దిపాటిగా నడిచే బోర్ల మోటార్లు సరిగ్గా నడవక రాత్రుళ్లు కూడా బోరుబావుల వద్ద పడికాపులు కాస్తూ కొందరు రైతులు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. లోవోల్టేజీ సమస్య నిరంతరం 12 గంటలు పగటి పూట విద్యుత్ సరఫరాను చేయాలని జల సాధన సమితి ఆధ్వర్యంలో రైతు, ప్రజా సంఘాలు ధర్నా చేపట్టి రైతులతో కరెంట్ కోతలతో నిరసనగా ఉద్యమించారు. ఎమ్మెల్యే ఇంటి ముట్టడి, రాస్తారోకోలు, సబ్‌స్టేషన్ ముట్టడి వంటి కార్యక్రమాలు నిర్వహించి ఉద్యమించారు.

**కేఎల్ఐ కాల్వకై పోరాటం...**

ఎల్లూరు ప్రాంతంలోని గుడిపల్లి రిజర్వాయర్ కూలిపోవడం వల్ల కాల్వ పనులు అసంపూర్తిగా నిలిచిపోయినప్పటికి నీటిపారుదల శాఖ నీటిని విడుదల చేయలేకపోయారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు 1998లో ఎల్లూరు నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర, కల్వకుర్తి ఎత్తిపోతల జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని అచలపక్షం, ప్రజలతో కలిసి ఉద్యమించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఆ ఉద్యమాన్ని ఆపేందుకు ఆంధ్రా నాయకులు అనేక కుట్రలు పన్నారు. దశాల వారిగా అన్ని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రభుత్వంపై ఉద్యమించారు.

# స్విట్స్‌లో ఘనంగా సంక్రాంతి ముందస్తు సంబరాలు..

**-పోటీలలో ప్రతిభ కనబరచిన విధ్యార్థులకు బహుమతుల పంపిణీ**

**దేవరకద్ర, జనవరి 11 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం స్విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సంక్రాంతి ముందస్తు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విధ్యార్థులకు ముగ్గులు, స్లోబైక్ రేసింగ్, కైట్ ఫెస్టివల్, మెహంది వేడుకలను నిర్వహించారు. ఈ సంబరాలలో విధ్యార్థులను ఉద్దేశించి కళాశాల డీన్ కాసోజు సుధాకార్ ప్రసంగిస్తూ మన సంస్కృతి సాంప్రాదా యాలను పదికాలాల పాటు పరిరక్షించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నా రు. అలాగే సాంప్రాదాయాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. కళాశాల ప్రిన్స్‌పాల్ సుధాకర్ ప్రసంగి స్తూ సంక్రాంతి రైతుల పండుగ అని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవటం మనందరి భాద్యతగా గుర్తించాలన్నారు.



స్విట్స్‌లో కైట్ ఫెస్టివల్‌లో పాల్గొన్న డీన్ సుధాకార్, విధ్యార్థులు



మెహంది వేసుకొంటున్న విధ్యార్థినిలు

**ఆకట్టుకొన్న సంబరాలు..**

స్విట్‌లో గురువారం సం క్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముందస్తు సంబరాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరచిన విధ్యార్థులకు భహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య అధ్యక్షుడు కల్వ కన్నయ్యశెట్టి, కార్యదర్శి బాలీశ్వర్, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, కార్యక్రమం కన్వీనర్ తేజవర్ధన్‌లతో పాటు ఆయా విభాగా అధిపతులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం...

- **పోటీ ప్రపంచంలో మహిళలు రాణించాలి**
- **భారత జాగృతి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు**
- **మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**

**కల్వకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త:** ఈనాటి సమాజంలో సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణలో భారత జాగృతి నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. ముగ్గుల పోటీలకు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో బాలి కల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, మహిళా అధ్యక్షురాలు చిలుక మంజుల, కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ భారతి, సభ్యులు వట్టెపు కిశోర్, పురుషోత్తం, గణేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మణిపాల్‌రెడ్డి, రాజేంద్రకుమార్, ప్రకృతాంబ, సుజాత, శోభారాణి, రాధిక, రజిత, పద్మమ్మ, కైసర్, సుల్తాన్, ఖాజాబేగం, సుధారాణి తదితరులు ఉన్నారు.



విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తున్న దృశ్యం


# అంత్యక్రియలకు అభిమన్యుడి ఆర్థికసాయం..

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ యువనేత, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి ఆపనులకు నిత్యం ఏదో రకంగా తనవంతు సాయం చేస్తూ ఉదారతను చాటుకుంటున్నారు. రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామంలో రాసమళ్ల లింగయ్య అనారోగ్యంతో గురువారం మరణించాడు. విషయం తెలుసుకున్న యువనేత అభిమన్యురెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి ప్రకటించాడు. బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం ప్రకటించడంతో అభిమన్య రెడ్డి యువసేన సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నారాయణరెడ్డి, మోటే శ్రీశైలం, దండు రంగయ్య, రామస్వామి, యాదయ్య, అల్వాల వీరస్వామి, బాలస్వామి, నరేశ్ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా రాజాపూర్ మండలం చోక్కంపేట గ్రామపంచాయతీలోన చాకలి పెంటమ్మ(75) వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అభిమన్యురెడ్డి బాధితకుంబానికి సానుభూతి తెలిపి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సాయం ప్రకటించారు. ఈమేరకు అభిమన్య యువసేన సభ్యులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యానాయక్, ఉపసర్పంచ్ బోయ నీలమ్మ, గ్రామ కో ఆప్షన్ అజీమొద్దీన్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు యాదగిరి, ఉప అధ్యక్షుడు అజీమ్‌య యూత్‌వింగ్ అధ్యక్షుడు బోయ రాజు, శాంతయ్య, రామకృష్ణ, రాచచంద్రయ్య, సురేశ్, రమేశ్, నార్య, ఇబ్రహీం పాల్గొన్నారు.



## పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**బిజినేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :** మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల కారుకొండ పాలెం శ్రీ గాయత్రి పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బాలికలకు ముగ్గుల పోటీ, బాలురకు పతంగుల పోటీ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ప్రిన్సిపాల్ రఫీ అహ్మద్, ఉపాధ్యాయులు వీరేష్, చైతన్య, భాగ్యలక్ష్మి, లావణ్య, భారతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కళాశాల అభివృద్ధికి కృషి..!!

**- ఎమ్మెల్యేలు జీఎంఆర్, యెన్నం..**



**భూత్పూర్, జనవరి 11, ప్రభాతవార్త :** ఎంవీఎస్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తమ వంతు కృ షి చేస్తామని ఎ మ్మెల్యేలు జి మ ధుసూధ న్‌రెడ్డి (జీఎంఆర్), యె న్నం శ్రీనివాస్‌రె డ్డిలు పేర్కొన్నా రు. గురువారం వారు క్రిష్టియన్ పల్లిలోని ఎంవీ ఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను సందర్శిం చారు. ప్రిన్సి పాల్ పద్మావతి, ఇతర అద్యాపక బృందంతో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో సమస్యల పరిష్కారానిని తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యేలు హామి ఇచ్చారు.

## జాతీయ స్థాయి యువజన ఉత్సవాల్లో శివకుమార్

**కల్వకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ జాతీయ స్థాయి యువజన ఉత్సవాల్లో భాగంగా మహారాష్ట్రలోని నాశిక్‌లో ఈ నెల 12 నుంచి 16వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని మహబూ బ్‌నగర్ జిల్లా యువజన అధికారి కోటానాయక్ తెలిపారు. భారత్ నుంచి అన్ని రాష్ట్రాల నుంచి ఉత్తమ యువత ఈ కార్యక్రమంలో పాల్గొంటా రని, దేశ ప్రధాని మోడీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనడం చాలాగర్వంగా ఉందని శివకుమార్ తెలిపారు.




## రైతుబంధు నిధులు సకాలంలో చెల్లించాలి

**మహబూబ్‌నగర్ జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11 ప్రభాతవార్త :** రైతుబంధు నిధులను రైతులకు సకాలంలో చెల్లించాలని జిల్లా పరిషత్ మూడవస్థాయి సంఘ అధ్యక్షులు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్‌లో నిర్వహించిన జడ్పీ 3వ స్థాయి సంఘ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. వ్యవసాయ అనుబంధ అంశాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకం కింద డిడిలు చెల్లించిన వారందరికి గొర్రెలు ఇవ్వాలని అన్నారు. రైతుబంధు నిధులను నిర్వాసితులకు సకాలంలో చెల్లించాలన్నారు. రైతుభీమా, రైతు వేదికల వినియోగం, వానాకాలం ధాన్యం సేకరణ, పశు సంవర్ధక, ఉద్యాన, పట్టు పరిశ్రమల పథకాలు ఆయిల్ పాం తోటల పెంపకం, అటవిశాఖ, మత్స్యశాఖల అంశాలపై చర్చ జరిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి, స్థాయి సంఘ సభ్యులు, వ్యవసాయ పశు సంవర్ధక, ఉద్యాన, భూగర్భ జలశాఖల అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి జనవరి 11 ప్రభాతవార్త:** విద్యార్థులు విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకుంటారని, ఆ దిశగా విద్యార్థులను అన్ని విధాలుగా ప్రొత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేపట్టిన సేవలు ఎంతో అమో ఘమని ఫౌండేషన్ సభ్యులు పేర్కొంటున్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల, తోటపల్లి, గుండూర్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు రాఘవేందర్‌రెడ్డి సమకూర్చి అందించిన స్కాన్ అండ్ లెర్న్ పుస్తకాలను విద్యార్థులకు అందించారు. అవకాశాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు విద్యలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ, ఎస్ఎమ్‌సీ చైర్మన్ వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నిజామొద్దిన్, మాజీ ఎంపీటీసీజలాల్, రామచంద్రయ్యగౌడ్, తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగయ్యగౌడ్, వార్డు సభ్యులు భాస్కర్, గౌసుద్దీన్, నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకటయ్య, పాండు, శ్రీను, ఏజాస్, అనిల్, శ్రీకాంత్‌రెడ్డి, పాండు, రవి, పరమేశ్వర్, ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య, ఆవ గణేష్, హసన్, శివగౌడ్, శ్రీనునాయక్ ఉన్నారు.

## పాఠశాలలో ముగ్గుల, గాలిపటాల పోటీలు



**కల్వకుర్తిరూరల్, జనవరి11 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని లింగసాని పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సంక్రాంతి పర్వదినాలను పుర స్కరించుకొని ముగ్గుల, గాలిపటాల పోటీలు కోలాహలంగా నిర్వహించారు. విద్యార్థులు ముగ్గుల పోటీల్లో పాల్గొని రంగు రంగులతో ముగ్గులను వేసి తమలోని నైపుణ్యతను ప్రదర్శించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను ప్రధానంచేశారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయ బృందం మహేశ్వరి, వెంకటేష్, మహేశ్వరం, నెహ్రు ప్రసాద్, నహీమొద్దిన్, జ్యోత్స్న, చైర్మన్ బాల్‌నాగయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేత



గెలుపొందిన మహిళలతో జడ్పీ వైస్ చైర్మన్, ఎంపీపీ

**కొత్తకోట, జనవరి 11, ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం గురువారం మండల మహిళా సమైక్య ద్వారా ఎంపీపీ గుంత మౌనిక ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. పాలెం గ్రామానికి మొదటి బహుమతి కుక్కర్, రెండో బహుమతి కానయపల్లి గ్రామం పప్పు కుక్కర్, మూడోవ బహుమతి చర్లపల్లి గ్రామం మినీ కుక్కర్, నాలుగో బహుమతి పాలెం గ్రామం హాట్ బాక్స్‌లను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక మాట్లాడుతూ ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు అంటే వంటింటికి మాత్రమే పరిమితం కాదని వారుతలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆ దిశగా మహిళలు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ కేశవరెడ్డి, తహసిల్దార్ బాల్‌రెడ్డి, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ భీమ్‌రెడ్డి, ఎంపీటీసీ గులాబీగోవింద్, నాయకులుఅయ్యన్న, శేఖర్ గౌడ్ ఎంపీడీవోఆఫీస్ సిబ్బంది మహిళా సమైక్య ఆఫీస్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## తండాలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



తండా వాసులకు అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ అధికారులు

**కొత్తకోట, జనవరి11, ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కానాయపల్లి తండాలో వార్డు మెంబర్ అంజి నాయక్ సహకారంతో కొత్తకోట యూనియన్ బ్యాంక్ (ఆంధ్రబ్యాంక్) ఆధ్వర్యంలో తండా వాసులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంక్ ఖాతాదారులకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న రుణాలపై అవగాహన కల్పించారు. పీఎం యోజన పథకంలో భాగంగా ఏడాదికి కొంత డబ్బులు చెల్లిస్తే మరణాతరం 2 లక్షలు నగదు ఈ పథకం ద్వారా చెల్లిస్తామని బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా వసూలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం సాధించిన వారికి ఘన సన్మానం



ఉద్యోగం సాధించిన వారిని సన్మానిస్తున్న సంస్థ సభ్యులు

**కొత్తకోట, జనవరి 11, ప్రభాతవార్త:** కొత్తకోట ఎస్సీ కాలనీకి చెందిన బొబ్బిలి సంతోష, జనంపల్లి సంతోష్ లు వనపర్తి జిల్లా కోర్టు (న్యాయశాఖలో) ఆఫీస్ సబార్డినేట్ (అటెండర్)లుగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారం జె.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు జె.సతీష్ రాజువారిని అభినందిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం అందిస్తూ శాలు వాతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కష్టపడి చదివి పోటీ పరీక్షలో విజయం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచిన వీరిని సన్మానిస్తూ, యువత ఒక ప్రణాళిక ప్రకారం చదివి పోటీ పరీక్షలకు సిద్ధపడితే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువకులు కర్ణకుమార్, సుజ్ఞానం, మన్యం, పౌలు, రాజు, సంజీవరావు, హరీష్, స్కైలాబ్, దాసు, రమేష్, తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా సంక్రాంతి సంబురాలు

**వనపర్తి ప్రతినిధి, జనవరి11, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలల్లో గురువారంఘనంగా సంక్రాంతిపండుగ సంబురాలను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు అనిల్ తెలిపారు. పాఠశాల ఆవరణలో చిన్నారులు, ఉపాధ్యాయులురంగురంగులహరివిల్లు ముగ్గులను వేసారు. సంక్రాంతి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించడంతో పాటు విద్యార్థులకు బహుమతులను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.





# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**రేనాటి స్వాతంత్ర్య సమర యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**



వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 11, ప్రభాతవార్త:** రేనాటి స్వాతంత్ర్య సమర యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న అడుగు జాడల్లో నడుద్దామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి బీరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయం సమావేశా మందిరం ఆవరణలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ముందుగా ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న చిత్రపటానికి కలెక్టర్ పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న కూడ తన వంతుగా కీలక పాత్ర పోషించాడని తెలిపారు. ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి కి కుడి భుజంగా నిలిచి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొ న్నారని గుర్తు చేశారు. భారతదేశంకు స్వాతంత్ర్య వస్తే తమ జాతి కూడ అభివృద్ధి చెందుతుందని, మార్పు వస్తుందని స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన గొప్పవాడని తెలిపారు. నాటి పోరాటంలో కుల, మత, వర్గ బేదాలు లేకుండా అందరు భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఫలితంగానే స్వేచ్ఛ లభించిందని తెలిపారు. వడ్డేర జాతితో పాటు మనందరికీ చిరస్మరణీయుడుగా చిరకాలము పాటు గుర్తు ఉంటారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న అభయ హస్తం 5 గ్యారెంటీలలో అర్హులైన వడ్డేరులకు లబ్ది చేకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరపతి రావు, బి.సి.సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, సి.పి.ఓ.జె.వెంకటరమణ జిల్లా వడ్డే సంఘము అధ్యక్షుడు దాసరి భూమయ్య, ఆసంఘం జాతీయ కార్యదర్శి జరుపటి ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు పసుపుల గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, వనపర్తి పట్టణ అధ్యక్షుడు, కె.గోపాల్‌వర్కింగ్‌ప్రెసిడెంట్ రమేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చేయాలి

**◆ వనపర్తి డిఎంహెచ్‌ఓ డాక్టర్ జయచంద్ర మోహన్ , అసిస్టెంట్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాసులు**



సమావేశంలో మాట్లాడుతున్నా డిఎంహెచ్‌ఓ డాక్టర్ జయచంద్ర మోహన్

**వనపర్తి టౌన్, జనవరి 11, ప్రభాతవార్త :** తెలంగాణ ఆర్.ఎం.పి ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ వనపర్తి జిల్లాలోని ఆర్ఎంపీ పీఎంపీలకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వనపర్తి జిల్లా డీఎంహెచ్‌ఓ, ఆధ్వర్యంలో వనపర్తి ఎంబి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం అత్యవసర స్థాయి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వనపర్తి డిఎంహెచ్‌ఓ డాక్టర్ జయచంద్ర మోహన్ అసిస్టెంట్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాసులు, మాట్లాడుతూ ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సీరియస్ కేసులు గవర్నమెంట్‌కు పంపించి ప్రభుత్వానికి సహక రించాలని అధిక మోతాదులో మందులు ఉండరాదని ప్రభుత్వ గైడెన్స్ ప్రకారం నడుచుకోవాలని ఆ రకంగా నడుచుకొని వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి డెమో చంద్రయ్య, మద్దిలేటి, వనపర్తి ఆర్ఎంపీ డానియల్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు నరేందర్‌గౌడ్ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రాష్ట్ర నాయకులు స్వామి నాయుడు కృపాకర్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అలిపిరి వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ వనపర్తి టౌన్ అధ్యక్షుడు గంథం ప్రసాద్ జిల్లా కోశాధికారి విద్యాసాగర్ రెడ్డి, జిల్లానాయకులు భాషా నాయక్ వెంకటేశ్వర్లు సత్తార్ నరేందర్ యాదవ్ రాజశేఖర్ శశి కుమార్ శ్రీనివాస్ రెడ్డి రాజు జిల్లా ప్రచార కార్యదర్శి యూసుఫ్ జిల్లామీడియా ఆంజనేయులు సహాయ మీడియా చెన్నకేశవులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఆర్ఎంపీలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# నాసిరకంతో పనులు.. చోద్యం అధికారులు



సీఎం గ్రామానికి వెళ్లే మార్గంలో నాసిరకం కల్వర్టు నిర్మాణ పనులు

**ఉప్పునుంతల, జనవరి 11 ప్రభాతవార్త:** నన్ను ఎవ్వడు ఏం చేయలేడు, నేను పనులు చేయడమే కష్టకాలం, రోడ్లువేశాను కాని బిల్లులు రావు, అయితే నేను ఏమి చేయాలి చెప్పు, నేను రోడ్డు పనులు చేయడం చాలా కష్టతరం అని అయితే నేనేం చేయాలి అని ప్రజలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ నాసిరకం రోడ్డు పనులు చేపడుతున్నారు. సదరు కాంట్రాక్టర్ రోడ్డు పనులు చేస్తుండడం పట్ల ప్రశ్నిస్తే వారికి వార్నింగ్ ఇస్తూ పనులు చేపడుతున్నారు. సదరు కాంట్రాక్టర్‌కు రాజకీయ బలమో, ఆర్థిక బలమో తెలియదు కాని ఆయనను ప్రశ్నించేవాడే కరువయ్యాడు. గతప్రభుత్వ హయాంలో ఏమి చేశాడో తెలియదు కాని తమ ప్రభుత్వ హయాంలో నాసిరకం పనులు చేస్తే ఊరుకునే పరిస్థితి లేదని మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పష్టంగా పేర్కొన్నారు. కాని సదరు కాంట్రాక్టర్ పూర్తిగా నాసిరకం పనులు చేపడుతున్నారు. ఉప్పునుంతల, గట్టుకాడిపల్లి మార్గంలో ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు పూర్తిగా నాసిరకం పనులు చేపడుతున్నట్లు తేటతెల్లమైంది. నిర్మాణ పనుల కోసం కంకర, సిమెంటు, ఇసుక వాడాల్సి ఉండగా దానికి విరుద్ధంగా కంకర, ఇసుక తక్కువ శాతం వాడ డం, సిమెంటు వాడకుండా మట్టిని వాడడం ఎంతవరకు సమంజసమని గట్టుకాడిపల్లి, కంసాన్‌పల్లి గ్రామాల కు చెందిన ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు ఇరువైపులా నీళ్ల పోవడానికి చేస్తున్న మార్గంలో పూర్తిగా నాసిరకం పనులు చేపడుతున్నారు. రోడ్డు పనులు చేపడుతున్న సమయంలో సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపించింది. ఆర్అండ్‌బి శాఖ అధికారులు రోడ్డు పనులు పూర్తిగా అయి పోయేంత వరకు పర్యవేక్షించకుండా, సదరు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై రోడ్డు పనుల్లో నాణ్యత లోపించే విధంగా పనులు చేపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగ్రామానికి డబుల్ రోడ్డు పరిస్థితి ఇంత అధ్వాన్న స్థితిలో నెలకొంది. సదరు కాంట్రాక్టర్, సంబంధిత ఆర్అర్‌బి శాఖ అధికారుల నిర్లక్ష్యంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని సదరు కాంట్రాక్టర్‌నుబ్లాక్ లిస్టులోపెట్టాలని మండలప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఉప్పునుంతల, గట్టుకాడిపల్లి రోడ్డు దుస్థితి

## మున్సిపల్ కమిషనర్‌కి వినతి



మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**వనపర్తిటౌన్, జనవరి 11, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్న ప్లెక్సిల కట్టడి గురించి బిఆర్ఎస్ పార్టీ మున్సి పల్ కమీషనర్ వినతిపత్రం ఇచ్చి, గత ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పట్టణ పరిశుభ్రత, పచ్చదనం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధుల తెచ్చి రోడ్ల విస్తరణ చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, పట్టణ సుంద రీకరణ, పచ్చదనాన్ని పెంపొందించారు అని పట్టణంలో పరిశ్రుభత, పచ్చదనం కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉన్నది. గత ప్రభుత్వం ఫ్లెక్సిలు ఏర్పాటుకు తప్పనిసరి అనుమతితో పాటు నిర్ణీత సమయం విషతుల్యం అయ్యే ప్లెక్సిలపై ఆంక్షలు పెట్టింది అని గుర్తుచేస్తూ ఇటీవల పట్టణములో ఎటువంటి అనుమతి లేకుండా ఎక్కడపడితే అక్కడ ఇష్టారీతిన ప్లెక్సిలుఏర్పాటు చేస్తున్నారు. దీని వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్లెక్సిలు కూడా వాతావరణ సమతుల్యతను దెబ్బతీసే విధంగా కొన్ని టన్నులకొద్ది భూమిలో విషంగా తయారైరాబోయే తరాలకు ఆరోగ్యపరంగా ఇతర అంశాల పై తీవ్ర ప్రభావం చూపుతుంది. పట్టణంలో పరిశ్రుభత పచ్చదనంసుందరీకరణ కాపాడుటకోసం మున్సిపాలిటీ ఫ్లెక్సిల ఏర్పాటుపై కొన్ని ఆంక్షలు విధించాలని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేస్తున్నది. ఏర్పాటు చేసే ఫ్లెక్సిలు బయోడిగ్రేబుల్ అంటే విషవ దార్థాలు వెలువడకుండా భూమిలో నిక్షిప్తమయ్యే ఫ్లెక్సిలు ఏర్పాటు చేయాలని నిబంధన పెట్టాలి. ఫ్లెక్స్ ఏర్పాటుకు అనుమతితో పాటు నిర్ణీత సమయం విధించాలి. ఫ్లెక్సి ఏర్పాటు ఇతరులకు అభ్యంతరం లేకుండా ఏర్పాటు చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ సూచిస్తున్నది. కావున పట్టణ పరిశుభ్రత పచ్చదనం అభివృద్దిని కాపాడుటకు కృషిచేద్దామని బి.ఆర్.ఎస్ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. ఈ కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించిన వారిలో పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌గౌడ్, గంధం, పరంజ్యోతి, మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, యూత్ అధ్యక్షులు సూర్యవంశం, గిరి, నాయకులు శరవంద, వేణు గోపాల్, నీలస్వామి, సయ్యద్, జమీల్, నందిమల్ల. రమేష్, వెంకటేష్, యుగెంధర్‌రెడ్డి, జోహేబ్, వెంకటేష్, చిట్యాల. రాము, అగుపాగు. కుమార్, ఆనపటి. రాము, మంద. రాము, నందిమల్ల. రవి, బాబునాయక్, లతీఫ్, సీరివాటి. శంకర్, మహేష్ ఉన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో అన్నదానం

**ఖిల్లాఘణపురం, జనవరి 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఘన లింగేశ్వర భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయం ఆవరణలో గురువారం అమావాస్య సందర్భంగా దాతల సహకారంతో స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ప్రతి అమావాస్య రోజు గ్రామ యువకులు పెద్దలు, దాతల సహకారంతో ప్రతి అమావాస్య రోజు ఉమ్మడి జిల్లా నుండి భక్తులు ఎక్కువ మొత్తంలో వస్తుంటారని వారందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు గోపి తెలిపారు.

## ఎక్కువ మందికి ఉపాధి కల్పించాలి

**■ జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ మంది కూలీలకు పని కల్పించే విధంగా చూడాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి కోరారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా పరిషత్ రెండవ స్టాండింగ్ కమిటి సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 2023,24లో 1.38 లక్షల జాబ్‌కార్డులు ఇచ్చినప్పటికి ఇంకా మరింత మందికి ఈ పథకం కింద పని కల్పించాలని అన్నారు. పండ్ల తోటల పెంపకం, గిరి వికాస పథకం, మిషన్ భగీరథ, చేనేత, జౌళి, దేవాదాయ, యువజన క్రీడాశాఖల అభివృద్ధి పనులపై జరిగిన సమీక్ష సందర్భంగా పనులలో జాప్యం లేకుండా చూడాలన్నారు. కోయిల్‌కొండ జడ్పీటిసి, డిప్యూటి సీఈఓ జి. మున్ని సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**చిన్నచింతకుంట, జనవరి 11 ప్రభాతవార్త:** భారతదేశం గర్వించదగ్గ గొప్ప నాయకుల్లో స్వామి వివేకానందుడు ఒకరని, నరనరాల్లో దేశ భక్తిని నింపుకొని భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రపం చానికి ఎలుగెత్తి చాటిన గొప్పవ్యక్తి స్వామి వివేకానందుడు అని ఆయన జయంతిని జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందని ప్రధా నోపాధ్యాయులు రవిశంకర్ అన్నారు. గురువారం ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినస్వామి వివేకానంద జయంతి వేడుకల్లో రవిశంకర్ మాట్లా డుతూ విద్యార్థులు వివేకానందుని జీవిత చరిత్రను చదవడం ద్వారా ఎంతో స్ఫూర్తిని పొందుతారన్నారు. వివేకానందుని సందే శాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో స్వామి వివేకానంద జీవిత చరిత్రకు సంబంధించిన అరుదైన చిత్రాలను ప్రదర్శించారు. ఫొటో ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేసింది. స్వామి వివేకానందుని జీవితంపైవిద్యార్థులకువ్యాసరచన, ఉపన్యాస పోటీలనున్విహిం చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై నిర్లక్ష్యం!



మున్సిపాలిటీ కార్యాలయం వద్ద చెట్ల మధ్యలో సమాచార హక్కు చట్టం బోర్డు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కాకపోతే సమాచార హక్కు చట్టం ద్వారా సమస్యలకు గల పూర్తి సమాచారం తీసుకుని సంబంధించిన అధికారుల వద్దకు వెళ్లి పరిష్కరించుకునే విధంగా చట్టాన్ని తయారు చేయడం జరిగింది. సమాచారం హక్కు చట్టంకు సంబంధించిన అధికారుల వివరాలతో కార్యాలయంకు వచ్చే ప్రజలకు కనిపించే విధంగా బోర్డు తయారు చేసి అందులో వివరాలు అందుబాటులో ఉంచుతారు. వనపర్తి మున్సిపాలిటీలో సమాచార హక్కు చట్టం బోర్డు ప్రజలకు కనిపించే విధంగా బోర్డు తయారు చేసి అందులో వివరాలు అందుబాటులో ఉంచుతారు. వనపర్తి మున్సిపాలిటీలో సమాచార హక్కు చట్టం బోర్డు ప్రజలకు కనబడకుండా చెట్ల మధ్యలో ఉంచారు. దీనివల్ల సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు పెట్టిన తరువాత ఈ అధికారిని సంప్రదించాలో ప్రజలకి తెలియని పరిస్థితి ఏర్పడింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్యాలయం బయట ఒక మూలన చెట్ల మధ్య ఉంచడంతో ఎవరికీ కనబడకుండా పోయిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్డును అందరికీ కనబడేటట్లు పెట్టాలని మున్సిపాలిటీ వచ్చే ప్రజలు కోరుతున్నారు.

## శానిటేషన్ పనులు చురుకుగా నిర్వహించాలి

**● నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త:** గురువారం తన చాంబర్‌లో అన్ని మున్సిపాలిటీ కమిషనర్లు శానిటేషన్ ఇంఛార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని మున్సిపాలిటీలలో పన్నుల సకాలంలో వసూలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు శానిటేషన్ పనులు ముమ్మరం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

## రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి

**చిన్నచింతకుంట, జనవరి 11 ప్రభాతవార్త:** మండలంలోని రైతు సోదరులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేష్‌కన్నా తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ యాసంగి 2023,24 సంవత్సరానికి సంబంధించిన రైతు బంధుకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని రైతులు ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. రైతుబంధుకు దరఖాస్తు చేసుకునే రైతులు సంబంధిత ఏఈఓలకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్‌లతో దరఖాస్తు ఫారం నింపిఏఈఓలకుఅందించాలన్నారు. ఇదివరకే రైతుబంధునగదు అందుతున్న రైతులు మరల దరఖాస్తు చేసుకునే అవసరం లేదని ఏఓ తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నేతలు

**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డిలు గెలుపొందిన సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని గురువారం తెల్లవారుజామున వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్‌యాదవ్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్, నాయకులు వై.కృష్ణారెడ్డి, శశిపాల్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, మేడిశెట్టి సురేష్, మిర్యాల రాజయ్యలు దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిని శాలువాలతో సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందించారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసి జడ్పీ చైర్మన్

**గద్వాల ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ బి.ఎం సంతోష్‌ను జిల్లా జడ్పీ చైర్‌పర్సన్, సరిత తిరుపతయ్య గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ చాంబర్‌లో కలవడం జరిగిందని, ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వీరివెంట కాంగ్రెస్ ముఖ్య నాయకులు తిరుపతయ్య, మధుసూదన్‌బాబు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యలో రాణించాలి

**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** ప్రస్తుతం ఆధునిక యుగంలో సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యలో రాణించాలని పోతేపల్లి గ్రామ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మ, రాచూర్ సర్పంచ్ కొంగళ్ల జయమ్మలు అన్నారు. మండల పరిధిలోని పోతేపల్లి, రాచూర్ గ్రామాల్లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన స్కాన్ అండ్ లెర్న్ పాఠ్య పుస్తకాలను 10వ తరగతి విద్యార్థులకు అందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగమ్మ, మాజీ సర్పంచ్ అంతయ్య, శ్రీశైలం, వెంకట్రావ్, సలేశ్వరం, బాలరాజు, యాదయ్య, జయరాం, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఆనంద్‌కుమార్‌రెడ్డి, రవీందర్, రుకియా బేగం, రాజ్యలక్ష్మి, ఫౌండేషన్‌సభ్యులురమేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## జనరల్ బాడీ సమావేశం విజయవంతం చేద్దాం

**రాజాపూర్, జనవరి 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నేడు ఉదయం 10.30 గం.లకు జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిపి సుశీల రమేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనరల్ బాడీ సమావేశానికి ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంబంధిత అధికారులు అందరం పాల్గొని గ్రామాల అభివృద్ధి కోసం చర్చించి ఎలాంటి సమస్యలు లేకుండా గ్రామాలను అభివృద్ధి పరచుకోవడానికి అందరి సహాయ సహకారాలు అవసరమని జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేద్దామని ఆమె కోరారు.

## ముద్రలోను దరఖాస్తుకు నేడు చివరి రోజు

**లింగాల, జనవరి 11 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాన్ని చిన్న వ్యాపారస్తులు, నిరుద్యోగులు ఈ పథకాన్ని ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని బ్యాంకు మేనేజర్ మోహన్ కోరారు. గురువారం లింగాల మండల కేంద్రంలోని బ్యాంక్ ఆవరణలో ముద్ర రుణమేళా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మోహన్ మాట్లాడుతూ ఈ ముద్ర లోన్ కార్యక్రమం మూడు రోజుల నుంచి నిర్వహించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందాలనుకునే వారికి బ్యాంక్ నుంచి రూ. 10 లక్షల వరకు ముద్రలోను రుణం తీసుకునే అవకాశం కల్పించిందన్నారు. ముద్రలోనే పొందాలనుకునే వారు ముద్రరుణ దరఖాస్తు పత్రం, గ్రామ పంచాయతీ నుంచి అనుమతి పొందాలని, పాన్‌కార్డు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పత్రం, రెండు ఫొటోలు, వార్షిక ఆదాయ ధృవీకరణ పత్రాలను తీసుకొని బ్యాంక్ అధికారులను సంప్రదించాలని కోరారు.

## శ్రీకురుమన్న కొండకు భక్తుల తాకిడి

**చిన్నచింతకుంట, జనవరి 11 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్యదైవం, కొలిచిన వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు భారీగా తరలివచ్చారు. గురువారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ఉదయానికి కురుమూర్తి కొండకు చేరుకున్నారు. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు ప్రధాన క్యూలైన్లలో బారులు తీరి శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. కొండపై గల శ్రీ లక్ష్మీదేవి అమ్మవారు, స్వామివారి పాదుకలైన ఉద్దాలను దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా..

- జాగ్రత్తలు పాటించాలి
- కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి
- ఇండ్లకు తాళాలు వేయవద్దు
- మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి11 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సెలవులు ఉన్నందున పండుగలకు సొంత ఊళ్లకు, దూర ప్రాంతాలకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగినజాగ్రత్తలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సంక్రాంతి పండగ దృష్ట్యా చోరీలు జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టామని, ఈ విషయంలో జిల్లా ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు.

**పోలీసుల సూచనలు:** దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సిసి కెమెరాలు అమర్చుకోవాలని, ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి చెప్పాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పవదని తెలిపారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని, బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని తమతోపాటే తీసుకెళ్లాలని, ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైటు వేసి ఉంచాలని అన్నారు. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలని హోం సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్ ప్రత్యక్షంగా చూసుకునే వీలుందన్నారు. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివిలు, ఆన్‌లైన్/ మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. హోం సెక్యూరిటీ సర్వెలెన్స్‌కు ఇవి ఉపయుక్తం అన్నారు. స్థానికపోలీస్ స్టేషన్‌నంబర్ అందుబాటులో ఉంచుకోవాలని అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనుమానాస్ప కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 871259360కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



**గద్వాల ప్రతినిధి, జనవరి11 ప్రభాతవార్త:** దేశంకోసం స్వాతంత్ర్య పోరాటం చేసిన వీరులలో వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయం అని జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య అన్నారు. గురువారం జిల్లా ఐడిఓసి కార్యాలయ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డె ఓబన్న 217వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యతో కలిసి వడ్డె ఓబన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ బహుజనులందరు వడ్డె ఓబన్నను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నల్లమల ప్రాంతం చుట్టు బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వడ్డెరలు, బోయలు, చెంచులు మొదలైన క్రూరమైన సంచార జాతులకు నాయకత్వం వహించిన అధిపతిగా, వడ్డె ఓబన్న స్వాతంత్ర్య సమర యోధుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో రేనాటి ప్రాంతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి అంగరక్షకుడుగా, సైన్యాధ్యక్షుడుగా ఓబన్న వీరోచిత పోరాటం చేశాడని, ఆయన సేవలు ఎనలేనివని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, జడ్పీ సీఈఓకాంతమ్మ, బిసి సంక్షేమ శాఖ అధికారిశ్వేత ప్రియదర్శిని, జిల్లాఅధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



**కొత్తకోట, జనవరి 11, ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో గురువారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకల సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వడ్డెర ఓబన్న సేవలను కొనియాడారు. వడ్డే కులానికి ఓబన్న ఓ దైవం అని ఆయన సాయుధ పోరాటంలో ఎలలేని సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ వామన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్లు భరత్ భూషణ్, నవీన్ కుమార్ రెడ్డి, తిరుపతయ్య, నాయకులు అయ్యన్న, సత్యం యాదవ్, అంజన్న యాదవ్ వినోద్ సాగర్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి ఘన నివాళి



**వనపర్తి టౌన్, జనవరి 11, ప్రభాతవార్త:** భారతదేశ మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి 58వ వర్ధంతి సందర్బంగా వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కౌన్సిలర్లు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం భారతదేశ రెండవ మాజీ ప్రధాని అయిన లాల్ బహుదూర్ శాస్త్రి చేసిన సేవలను వారు జ్ఞాపకం చేస్తున్నారు. 1904 అక్టోబర్ 02వ తేదీన జన్మించిన ఆయన 1947లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. భారత మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ తర్వాత భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆయన కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఎనలేని సేవలను అందించి 1966 జనవరి 11వ తేదీన పరమపదించారు. ఈ సందర్బంగా వారు ఆయన సేవలను కొని ఆడారు కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు వెంకటేష్ చీర్ల సత్యం, మధుసూదన్ గౌడ్ సీనియర్ నాయకులు లక్కాకుల సతీష్, షఫీ, చుక్క రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి శంకరయ్య, యువకులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పేదల కష్టాలను దూరం చేస్తున్న ప్రధానంత్రి నరెంద్రమోడీ



**మిడ్జిల్, జనవరి11 ప్రభాత వార్త:** మండల పరిధిలోని సింగందొడ్డి మంగళగుంట గ్రామంలో నిర్వహించిన వికసిత్ భారత సంకల్ప యాత్రను గ్రామ సర్పంచ్ బాలమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెతిరుపతి మాట్లాడుతూ కేంద్రంలో ఉచితంగా పేదలకు గర్భిణీ, కళ్యాణ్ అన్నయోజన, రేషన్‌బియ్యం అంద జేసింది. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తుందని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పని 100 రోజులు కల్పిస్తుందని అనేక సంక్షేమ పథకాలను కల్పిస్తూ 2047 వరకు అభివృద్ధి చెందిన దేశంలో నిలవాలని సంకల్ప వికాస్‌తో ప్రజలకు వివరంగా తెలియజేయాలని వారన్నారు. కార్యక్రమంలో జడ్చర్లఎపిజివిబి అసిస్టెంట్ మేనేజర్ దత్తారెడ్డి, ఉపసర్పంచ్ భారతమ్మ నరేష్‌నాయక్, బిజెపి మండల కార్యదర్శి భాస్కర్, రవిందర్, నవీన్, విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, యుగెందర్, ఏఈఓ నతేజ, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి : గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



హాస్టల్లో భోజనం వడ్డిస్తున్న జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త:** విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టిపెట్టి పదవ తరగతిలో మంచి ఫలితాలు సారించాలని, మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఆదేశించారు. గురువారం జోగులాంబ గద్వాల పట్టణంలోని బిసి, ఎస్సీ, సంక్షేమ హాస్టల్‌లను అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టల్లోని వంటగదిని, భోజనశాల, డార్మిటరీలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టల్ పిల్లలతో కలెక్టర్ మాట్లాడారు. ఉదయం ఏం తిన్నారని అడగగా కిచిడీ తిన్నామని విద్యార్థులు సమాధానం ఇచ్చారు రికార్డులు అన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టాలని విద్యార్థులకు పాలు, గుడ్లు, అరటిపళ్ల మెనూ ప్రకారం ఇవ్వాలని వార్డెన్‌కు ఆదేశించారు. పిల్లలు ఎందుకు తక్కువ ఉన్నారని వార్డెన్‌ను అడుగగా కొంతమంది పిల్లలు ఊళ్లకి వెళ్లారని వార్డెన్ సమాధానం ఇచ్చారు. అందుకు కలెక్టర్ చదువుకునే పిల్లలు బడిలో ఉండాలని, స్కూల్ పూర్తిఅయిన తర్వాతనే వెళ్లాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పిల్లలు బడిలో ఉండేటట్లు చూడాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని తెలిపారు. అనంతరం చింతలపేటలోని బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి 8,9,10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు కలెక్టర్ మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలాఉందని అడిగి తెలుసుకున్నారు. కొంతమందియూనిఫాం లేని విద్యార్థులను గమనించి విద్యార్థులకు యూనిఫాం ఎందుకు లేదని ప్రధానోపాధ్యాయులను అడిగారు. విద్యార్థులకు స్కూల్ డ్రస్, బ్యాడ్జి, హాజరు శాతం క్లాసు వారిగా తప్పనిసరిగా ఉండాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఈ సంవత్సరం 10/10 మార్కులు వచ్చేలా చూడాలని అన్నారు అన్ని స్కూల్స్‌లో విద్యార్థులకు స్కూల్ డ్రెస్, బ్యాడ్జి హాజరు, మెను ప్రకారం మధ్యాహ్న భోజనం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని ఇంఛార్జి జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రధానోపాధ్యాయుడికి మెమో జారీచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఇంఛార్జి డీఈఓ ఇందిర, హైస్కూల్ హెచ్‌ఎం ఆనంద్ నిలయం వార్డెన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మెనూ వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

## సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

### - అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త:** జిల్లా సమస్యల పరిష్కారానికి వసతి గృహాల విద్యార్థుల విద్యాభివృద్ధి, పేద ప్రజల సంక్షేమ పథకాలకు అన్ని శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డిలు కోరారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతకుమారి అధ్యక్షతన కొనసాగిన స్థాయి సంఘాల సమావేశానికి అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరయ్యారు. జిల్లాలోని విద్య సంక్షేమ వసతి గృహాల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని వారు వెల్లడించారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, వైద్యం, విద్య, అటవీ శాఖ, జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్ శాఖ, మైనార్టీ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్, మిషన్ భగీరథ, మహాత్మా జ్యోతిరావుపూలే గురుకులు, ట్రైబల్ వెల్ఫేర్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ తదితర శాఖలపై రాత్రి 7.30 గంటల వరకు సుదీర్ఘంగా ప్రతి శాఖలో ఉన్న సమస్యలపై చర్చించారు. అధికారుల నిర్లక్ష్యంతో షెడ్యూల్డ్ కులాలు, గురుకుల వసతి గృహాల్లో విద్యార్థుల వసతులపై విద్యపై సరైన పర్యవేక్షణ లేని కారణంగా పేద విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని జాప్యం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

అధికారులు తమ శాఖల సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదికలు సమర్పించాలని సూచించారు. స్థాయి సంఘాల సమావేశాలకు అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని జిల్లా పరిషత్ చైర్మన్ శాంత కుమారి సూచించారు. స్థాయి సంఘాల్లో చర్చించిన ప్రతి అంశాలను శాఖల అధికారులు వచ్చే సమావేశాల నాటికి ప్రగతి పథంలో పయనిం చేలా కృషి చేయాలని ఆమె కోరారు. స్థాయి సంఘాల సమావేశపు అన్ని శాఖల అంశాలవారీగా చర్చించినట్లు ఆయన తెలిపారు. విద్యా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తుందని వైస్ చైర్మన్ వెల్లడించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ఉష, జెడ్పీటీసీ సభ్యులు కేవీఎన్‌రెడ్డి, శ్రీశైలం, దయాకర్‌రెడ్డి, రాంబాబు, ప్రతాప్‌రెడ్డి, మంత్రియానాయక్, గౌరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్

**ఖిల్లాఘణపురం, జనవరి 11, ప్రభాతవార్త:** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ డాక్టర్ రంజిత్ రెడ్డికి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్, ప్రసూతి వార్డు, ల్యాబ్ లను పరిశీలించారు సీజనల్ వ్యాధులపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ మండల పరిషత్ కార్యాలయం అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజా పాలన దరఖాస్తులు ఆన్లైన్ నమోదు పై వెంపిడిఓ విజయ్ కుమార్ ను అడిగారు శుక్రవారం కల్లా పూర్తి స్థాయిలో నమోదు చేయిస్తామని ఎంపీడీవో తెలియజేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాలని తహసిల్దార్ పాండుకు సూచించారు. అనుమతులు లేకుండా వాగుల నుండి ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేయించాలని తాహసిల్దార్ కు చెప్పారు. అంతకుముందు జడ్పీ బాలుర హై స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల గైర్హాజర్ పై దృష్టి సారించాలని పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గణితం ఆంగ్లం భాష పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తాహసిల్దార్ పరమేష్ గిర్దివర్ గణేష్. ఎంపీ ఓ రాజు మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రెవెన్యూ మండల అధికారులతో సమావేశమైన కలెక్టర్

## ముదిరాజుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ కిరణ్

**బిజినేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:** పల్లెపల్లెన ముదిరాజ్ జెండా ఎగు రవేసి తమ ఐక్యతను, ఆత్మ గౌరవాన్ని ప్రపంచా నికి చాటి చెబుతామని వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ గంగనమోని కిరణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం మల్లికార్జున మత్స్యకారుల సంఘం భవనంలో క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. గంగనమోని కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60లక్షల పైచిలుకు ఉన్న ముదిరాజ్ కులస్తులను రాజకీయంగా ఎదగకుండా కొందరు చూస్తున్నారని అన్నారు. రాజ్యాధికారం లక్ష్యంగా బిసి డి నుంచి బిసి ఎలోకి మార్పే ధ్యేయంగా భవిష్యత్తు పోరాటాలు చేయాలన్నారు. చట్టసభల ద్వారాముదిరాజ్ హక్కులనుసాధిద్దామని అందుకు అనుగుణంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లు తమసత్తా చాటాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో ఏపార్టీ అయినా సరే ముదిరాజ్‌లను విస్మరించి టికెట్ కేటాయించకపోతే తప్పనిసరి ముదిరాజ్‌ల పవర్ ఏంటో చూపించాలని కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో త్వర లోనే ముదిరాజ్ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తామని ఆ సభ ద్వారా పల్లె పల్లెనా ముదిరాజ్‌లను ఐక్యంచేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. నేటికి గ్రామాల్లో ఎంతో మంది జీవనోపాధి లేక రకరకాల కూలీ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారని ప్రభుత్వాలు వారికి జీవనోపాధి కల్పించే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు. ఉపాధి లేక ఎంతో మంది పండ్లుకాయలు అమ్ముకొని జీవనం సాగిస్తుండగా ఎంత మంది కూలీ పనులు చేస్తూ రోజులు గడుపుతున్నారని చెప్పారు. మత్స్యశాఖ ద్వారా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రభుత్వం అందరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ గంగనమోని తిరుపతయ్య, మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల అల్లోజీ, ముదిరాజ్ మహాసభ కార్యదర్శి సందు యాదగిరి, గొడుగు సహదేవుడు, బొందయ్య, సొప్పరి బాలస్వామి, పర్వతాలు, చిరంజీవి, లక్ష్మయ్య, బంగారయ్య, శంకర్, చిరంజీవి పాల్గొన్నారు.

## బొల్లంపల్లి ముదిరాజ్ గ్రామ కమిటీ ఎన్నిక

**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** మండలంలోని బొల్లంపల్లి ముదిరాజ్ గ్రామ కమిటీని గురువారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిలికేశ్వరం యాదయ్య, ఉపాధ్యక్షులుగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా శివ, సహాయ కార్యదర్శిగా రవి, కోశాధికారిగా నరేష్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటీని శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బొక్కల శ్రీను, నాయకులు ఎర్ర శ్రీను, రంగారాతి శ్రీశైలం ముదిరాజ్, పిల్లి దేవేందర్ ముదిరాజ్, బాలకృష్ణ, వెంకటేష్, శేఖర్, రామకృష్ణ, శ్యాం, నాగరాజు, రమేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.



ముదిరాజ్ గ్రామ కమిటీని సన్మానిస్తున్న దృశ్యం



## బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

**వనపర్తి టౌన్, జనవరి 11, ప్రభాతవార్త:** మహిళా శిశు సంక్షేమ శాఖలోని, మహిళా సాధికారిక కేంద్రం వారు బేటి బచావో బేటి పడావో పథకం మిషన్ శక్తి యొక్క సంభాల్ ఉప పథకం కింద ఉంది. దీని ద్వారా మహిళలు మరియు బాలికలు జాతి నిర్మాణంలో సమాన భాగస్వాములుగా ఉండేందుకు వీలు కల్పించడానికి వారి భద్రత రక్షణ మరియు సాధికారతం కోసం చేసే కార్యక్రమాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా, బాలిక జననాలను ప్రోత్సహించడానికి అమ్మాయికి జన్మనిచ్చిన తల్లిదండ్రులని గురువారం వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ముఖ్యఅతిధిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, సంచిత్ గాంగ్వర్ అమ్మాయిల తల్లులను, శాలువాతో సన్మానించి వారికి పండ్లను అందజేయడం జరిగింది. అక్కడి సౌకర్యాలను గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. భేటీ బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి సంవత్సరం జనన సమయానికి లింగ నిష్పత్తి రెండు పాయింట్లు పెరుగుదల, సంస్థాగతంగా జరిగే కాన్పులలో శాతంలో పెరుగుదల లేదా 95 శాతం లేదా ఆపైన సుస్థిరంగా నిలుపుట, సంవత్సరానికి బాలికలు సెకండరీ విద్యా స్థాయి మరియు నైపుణ్యాల పెంపుదల, సెకండరీ మరియు ఉన్నత విద్యా స్థాయిలో బాలికల డ్రాప్ అవుట్ రేట్‌ను అదుపులో ఉంచుట మొదలైనవి ముఖ్య లక్ష్యాలు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ కృష్ణ చైతన్య లక్ష్మమ్మ, భారతి, డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్, సూపర్వైజర్స్ జ్యోతి, జిల్లా ఆస్పత్రి సూపరెంటెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్, డాక్టర్ సిఎస్ ఆర్‌ఎంఓ, రవిశంకర్, డాక్టర్ అనుకుమారి, డాక్టర్ జరుహ, డాక్టర్. బంగాంయ్య, డాక్టర్ రాజకుమార్. డిసిపిఓ రాంబాబు, శ్రీ వాణి, సుమ, ప్రమీల ఇతరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**పాన్‌గల్, జనవరి11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బండపల్లి స్టేజి సమీపంలో ఈ నెల 6న రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌతమ్ నాయక్ కుటుంబానికి గురువారం గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్యా నాయక్ ఆధ్వర్యంలో తండాలో సేకరించిన విరాళాలు రూ.45 వేలు ఆస్పత్రిలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన గౌతం నాయక్ కుటుంబాన్ని అదేవిధంగా మృతి చెందిన మహేష్ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాలు వినోద్ సోమ్లు నాయక్ రవితేజ రాజు నాయక్ రవి ఉన్నారు.

## రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్‌కు ఘన సన్మానం

**కొత్తకోట, జనవరి 11, ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపల్ కేంద్రానికి చెందిన పబ్బ నరేందర్ గౌడ్ రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్‌గా నియమితులైన సందర్బంగా బిఆర్‌ఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్, కౌన్సిలర్ తిరుపతయ్య, కో ఆప్షన్ నెంబర్ అద్వానీ శీను, ఎస్ ఆర్‌ప్రేమయ్య, భీమ ప్రకాష్ శెట్టి, ప్రతాప్ రెడ్డి, వినోద్ సాగర్, పి శ్రీను సాగర్, వెంకటేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**పాన్‌గల్, జనవరి11, ప్రభాతవార్త:** క్రీడలతో నే స్నేహభావం పెంపొందుతుందని మాజీ జెడ్పిటిసి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము యాదవ్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని దావూద్ ఖాన్ పల్లి గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. చదువుతోపాటు ఎంచుకున్న క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. అంతకుముందు పోటీల్లో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాగేశ్వర్ నాయుడు విష్ణు ఆంజనేయులు కాంగ్రెస్ నాయకులు బ్రహ్మయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా గ్రామాల ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**అమరచింత, జనవరి 11, ప్రభాతవార్త:** అమరచింత మండల పరిధిలోని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అమరచింత మండల ఎస్సై, జగన్మోహన్ గ్రామాల ప్రజలను కోరారు. గురువారం అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామంలో గ్రామాలలో జరుగుతున్న వరుస దొంగతనాలపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలు వివాహ కార్యక్రమాలకు, కూలి పనులకు, వెళ్లేటప్పుడు గ్రామాల ప్రజలు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. అలాగే గ్రామాలలో ఉన్న వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామంలో ఎలాంటి సంఘటన జరిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామంలో ఎలాంటి సంఘటన జరిగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించవచ్చని ఆయన అన్నారు. సీసీ కెమెరా ఏర్పాటుకు గ్రామ ప్రజలతోపాటు పోలీస్ శాఖ వారి సహకారం ఉంటుందని ఆయన గ్రామాల ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, జమీరుద్దీన్, హెచ్ కానిస్టేబుల్, వలి, కానిస్టేబుల్ పర్వతాలు, అబ్దుల్ కలాం, వీరితోపాటు గ్రామ పెద్దలు ఎపాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుంచి పడి యువకుడి మృతి

**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** మండలంలోని భైరాపూర్ గ్రామానికి చెందిన వంశీ మండల కేంద్రంలోని బీసీ వసతి గృహం ప్రక్కన ఎలక్ట్రానిక్ మెకానికల్‌గా దుకాణం పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం రాత్రి పనులు ముగించుకొని భైరాపూర్‌కు వెళ్తుండగా గ్రామ సమీపంలో బైక్‌పై నుంచి అదుపు తప్పి క్రిందపడిపోవడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిం చారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులు అచ్చంపేట నుంచి భైరాపూర్ గ్రామానికి వచ్చి స్థిరపడ్డారు. ఉన్న ఒక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎంపిపి

**మిడ్జిల్, జనవరి11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బిఎస్‌ఎస్‌ఎల్ ఎంపిఎల్ 14 క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువకులకు మానసిక ఉల్లాసాన్ని శారీరకంగా ధృడత్వం, స్నేహ సంబంధాలు బలపడతాయని వారన్నారు. గెలుపోటములు సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఎంపిటిసి గౌస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే క్రీడలు యువకులు ఎంతో సంతోషమని వారన్నారు. అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ రాధికవెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ పద్మ మల్లేష్, మామిడి మాడ భాస్కర్, నిస్సార్ శంకర్, గోపాల్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి

**రాజాపూర్, జనవరి 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని బాల, బాలికలు, గాలిపటం, రంగోలి ఆటలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు అన్ని రకాలుగా రాణించాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థినీ, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థులు